ప్రజాజ్యోతి
ఆదివారం 10 మే 2026
10 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

## నేటి నుండి కొండగట్టు "పెద్దహనుమాన్ జయంతి" ఉత్సవాలు..

- మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు.
- మూడు లక్షల భక్తులు వస్తారని అంచనా
- 4లక్షల లడ్డు ప్రసాదాల తయారీ
- భక్తులకు మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తి
- ఆలయ ఈవో అంజన రెడ్డి.



09

## మట్టి కొల్లగొట్టి..

# కబ్జాకు దారేసి

- ఎస్సారెస్పీ భూములపై కబ్జాల ముప్పు
- కాకతీయ కాలువ కట్టలపై ఆక్రమణలు
- మట్టి తరలింపు.. భూముల కబ్జాకు దారి
- ఎస్సారెస్పీ స్థలాలు ఆక్రమణదారుల బారిన
- కాకతీయ కాలువ పరిసరాల్లో అక్రమ కబ్జాలు
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై ఆందోళన
- కాలువ కట్టలు ఖాళీ.. కబ్జాదారుల కబంధహస్తం
- తిమ్మాపూర్–వరంగల్ కాలువ ప్రాంతంలో కబ్జాలు
- మట్టి మాయం.. స్థలాలపై కన్నేసిన కబ్జాదారులు
- ఎస్సారెస్పీ స్థలాల రక్షణకు చర్యలు ఎప్పుడు?



02

# మట్టి కొల్లగొట్టి.. కబ్జాకు దారేసి

- మట్టి కొల్లగొట్టి.. కబ్జాకు దారేసి
- ఎస్సారెస్పీ భూములపై కబ్జాల ముప్పు
- కాకతీయ కాలువ కట్టలపై ఆక్రమణలు
- మట్టి తరలింపు.. భూముల కబ్జాకు దారి
- ఎస్సారెస్పీ స్థలాలు ఆక్రమణదారుల బారిన
- కాకతీయ కాలువ పరిసరాల్లో అక్రమ కబ్జాలు
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై ఆందోళన
- కాలువ కట్టలు ఖాళీ.. కబ్జాదారుల కబంధహస్తం
- తిమ్మాపూర్ వరంగల్ కాలువ ప్రాంతంలో కబ్జాలు
- మట్టి మాయం.. స్థలాలపై కన్నేసిన కబ్జాదారులు
- ఎస్సారెస్పీ స్థలాల రక్షణకు చర్యలు ఎప్పుడు?

**మానకొండూర్,మే,9:ప్రజాజ్యోతి :**

ఎస్సారెస్పీ స్థలం కబ్జాకు గురవుతోంది. వరంగల్ జిల్లాకు తాగు, సాగు నీరందించడానికి మానకొండూర్ నియోజకవర్గం మీదుగా కాకతీయ కాలువను నిర్మించారు. దాదాపు 45 ఏళ్ల కిందట తిమ్మాపూర్ నుంచి వరంగల్ వరకు కాకతీయ కాలువను తవ్వారు. ఆ సమయంలో వెలువడిన మట్టిని కాలువకు రెండు వైపులా కట్టపై పోశారు. అయితే కొన్నేళ్ల నుంచి కొందరు వివిధ అవసరాలకు ఆ మట్టిని తరలించడం మొదలుపెట్టారు. మట్టి పోయిన తర్వాత చదును అయిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారు.

మానకొండూర్ మండల పరిధిలోని ముంజంపల్లి, ఈదుల గట్టెపల్లి వరకు దాదాపు రెండు కిలోమీటర్ల వరకు కాలువ తవ్విన మట్టిని ఎత్తుగా పోశారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కూడా అందజేశారు. దాదాపు 150 అడుగుల వెడల్పుతో ఎత్తుగా పోసి హద్దుగా నిర్ణయించారు. కాలక్రమంలో కొందరు నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలించుకోపోవడం మొదలుపెట్టారు. ఆ మట్టిపై కాసులు దండుకున్నారు. అయినా అధికారులు అటు వైపు ఎవరూ చూడలేదు. తర్వాత ఖాళీగా మారిన ఆ భూమిని కొందరు ఆక్రమించుకొని, యథేచ్ఛగా పంటలు సాగు చేసుకుంటున్నారు. కాలువ కట్టకు ఆధారంగా ఉన్న మట్టి పోవడంతో బలహీనంగా మారింది. భారీ వర్షాలు వచ్చినప్పుడు కట్టకు గండిపడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**ఇరుకుగా రహదారి..**

మట్టి మాయం కావడంతో భూమిని చదును చేసి పంటలు సాగు చేస్తున్నారు. కాలువను ఆనుకొని సాగు చేయడంతో రహదారి ఇరుకుగా మారింది. కేవలం చిన్న వాహనాలు మాత్రమే వెళ్తున్నాయి. అధికారులు కూడా పరిశీలించడం కోసం కారులో అతి కష్టం మీద వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు సరిహద్దులను ఏర్పాటు చేయిస్తే ప్రభుత్వ స్థలాన్ని కాపాడినవారవుతారు.



## కరీంనగర్‌లో బంద్.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హౌస్ అరెస్ట్

**కరీంనగర్, మే,9:ప్రజాజ్యోతి::**

పట్టణంలో శనివారం బంద్ కొనసాగుతోంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై భాజపా దాడికి నిరసనగా కరీంనగర్ బంద్‌కు భారత రాష్ట్ర సమితి పిలుపునిచ్చింది. అయితే, బీఆర్ఎస్ బంద్‌కు కరీంనగర్ ప్రజలకు సంబంధమేంటని భాజపా ప్రశ్నించింది. బంద్‌ను అడ్డుకుంటామని హెచ్చరించింది. భాజపా, బీఆర్ఎస్ దాడులు వారి వ్యక్తిగత వ్యవహారమని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. పరస్పర భిన్న ప్రకటనల నేపథ్యంలో కరీంనగర్‌లో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు భారీగా మోహరించి ఎక్కడికక్కడ రాజకీయ పార్టీల కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను గృహనిర్బంధం చేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ శ్రేణులను ఉదయమే అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.






## తుమ్మిడిహట్టి బ్యారేజీ పూర్తి చేశాకే ఓట్లు అడగాలి

**మెట్‌పల్లి మే,9:ప్రజాజ్యోతి:**

తుమ్మడిహట్టి బ్యారేజీ పూర్తి చేసి ప్రాణహిత జలాలను ఎల్లంపల్లికి మళ్లించాకే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వరి, మక్కల కొనుగోళ్లు, తరలింపులో జాప్యంపై మండిపడ్డారు. ప్రధాన మంత్రి మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది 'బడే బాయ్ చోటే బాయ్' బంధమని, హైదరాబాద్‌కు రానున్న ప్రధానికి తుమ్మిడిహట్టిపై విన్నవించి అంగీకారం తీసుకు వస్తే పాలాభిషేకం చేస్తామన్నారు. పగుళ్లు వచ్చిన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు కాంట్రాక్టర్ మరమ్మతులు చేస్తానన్నా ప్రభుత్వం ఎందుకు అంగీకరించడం లేదని ప్రశ్నించారు.



# భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.**

ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో వేములవా డ పలు దేవాలయాలు అభివృద్ధి చేయడం జరుగుతుంది: చైర్మన్ పుల్కం రాజు హనుమంతుడి కృపాకటాక్షాలతో ప్రజలందరూఆయురారోగ్యాలతోసుఖ శాంతులతో వర్ధిల్లాలి చెర్మ న్ జైశ్రీరామ్ జై హనుమాన్ నామ స్మరణతో మారు మోగిన ఆధ్యా త్మిక క్షేత్రంహిందూ ధర్మ సంస్కృ తిని కాపాడుకోవడంలో ప్రతి ఒ క్కరూ భాగస్వాములు కావాలని వే ములవాడ మున్సిప ల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపుని చ్చారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వే ములవాడ పుణ్యక్షే త్రంలో హను మాన్ పెద్ద జయంతి వేడుక1sను పురస్కరించుకొని, హను మన్ దీక్షా సేవ సమితి ఆధ్వర్యం లో శనివారం శోభాయాత్రను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన చైర్మ న్, ఆంజనేయ స్వామి వారి చిత్రపటానికిపూజలునిర్వ హించియాత్రనుప్రారంభించారు.





ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, ప్రభుత్వ విప్, శాస నస భ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు శరవేగంగా సాగు తున్నా యి.

రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తో పాటు అనుబంధ దేవాలయా లు అభి వృద్ధి లక్ష్యంగా వెళ్లడం జరుగుతుంది. ప్రతి ఏటా కమిటీ సభ్యులు ఎంతో నిబ ద్ధతతో ఈ శోభాయాత్రను నిర్వహించ డం అభినందనీయమని కొనియాడా రు. భక్తి భావం మనిషిలో క్రమశిక్ష ణను, సామాజిక స్పృహను పెం పొందిస్తుందని, ఇలాంటి పవిత్ర కా ర్యక్రమాల్లో పాలుపంచుకోవ డం తన అదృష్టంగా భావిస్తున్నా నని హర్షం వ్యక్తం చేశారు. హనుమంతుడి కృ పాకటాక్షాలతో ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. అంతకుముందు, నగరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలు, క్షీరంతో శాస్త్రోక్తంగా అభిషేక ప్రక్రి యను నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రారంభమైన శోభాయాత్ర జై శ్రీరామ్.. జై హను మాన్ నామస్మరణతో వేములవా డవీధులన్నీమారుమోగిపోయాయి. భక్తులజయజయధ్వానాలు, బాజాభ జంత్రీలకోలాహలంమధ్య యాత్రకను లపండువగాసాగింది.

ఈ వేడుకల్లో అయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు కొండ రాజశేఖర్, కొక్కుల బాలకృష్ణ, నాయకులు బోనాల శివ, మూడపెల్లి నాగరాజు, సనుగుల సత్యం, ఎడ్ల శ్రీనివాస్, గోపు రాజేశం, మరిగడ్డ లచ్చయ్య, పోతారం సాయి తదితరులతో పాటు హనుమాన్ దీక్ష సేవ సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహారాణా ప్రతాప్ జయంతి

**వేములవాడ మే 9 ప్రజా జ్యోతి**



మహారాణా ప్రతాప్ సింగ్ 9 మే 1540 రోజున కుంబల్ గడ్ కోటా లో మహారాణాఉదయసింగ్ రాణి జైవంత బాయి దంపతుల కు జన్మించాడు 1572 మార్చి ఒకటవ తేదీన మేవారు రాజుగా పట్టాభిషేకం జరిగింది రాజస్థాన్లోని మేవార్ రాజ్యానికి 13వ రాజపుత్ర రాజు మొగల్ చక్రవర్తి అక్బర్ అధికృతను అంగీకరించకుండా చివరి శ్వాస వరకు స్వతంత్రం కోసం తన రాజ్యాన్ని కాపాడుకోవడం కొరకు పోరాడిన ధీరోదాత్తుడు మహరాణ ప్రతాప సింగ్ 1576లో జరిగిన ప్రసిద్ధ హల్దిగట్ యుద్ధం లో అక్బర్ సైన్యంతో ఒంటరిగా పోరాడి రాజపుత్ శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచారు అక్బర్ తన రాజ్యాన్ని విస్తరించడంలో భాగంగా రాజపుత్ర రాజులను లొంగదీసుకుంటున్న సమయంలో ప్రతాప సింగ్ మోఘాలులలకు తలవంచలేదు అక్బర్ తరపున రాజా మాన్ సింగ్ నేతృత్వంలో భారీ సైన్యంతో యుద్ధంలోకి రాగా ప్రతాప్ సింగ్ తన సైన్యంతో వారిని ఓడించాడు మహారాణ ప్రతాప్ సింగ్ తన యొక్క విజయాలకు అత్యంత నమ్మకమైన గుర్రం హల్దీ ఘాట్ యుద్ధంలో గాయపడిన తన యజమానిని సురక్షితంగా రక్షించి చివరికి ప్రాణాలు విడిచింది హల్దీ ఘాట్ యుద్ధం తర్వాత అడవుల్లోకి వెళ్లిన మహారాణా ప్రతాప్ సింగ్ (గేరెల్లా) మెరుపు దాడి విద్య తంత్రాలను ఉపయోగించి నిరంతరము వారిని వేదించాడు 1579 తర్వాత కుంభల్ ఘడ్ ఉదయపూర్ గోగుండ పశ్చిమ మేవార్ ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు 1597 జనవరి 19వ తేదీన 56 ఏళ్ల వయసులో చావండ్ లో మరణించాడు మహారాణా ప్రతాప్ త్యాగము రాజపుత్ శౌర్యము మరియు స్వతంత్ర కాంక్ష భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి ఆయన ఒక గొప్ప యోధుడు మాత్రమే కాకుండా ప్రజలకు గొప్ప రాజుగా పరిగణింపబడుతాడు

# భక్తి శ్రద్ధలతో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**సుల్తానాబాద్, మే 9 : (ప్రజా జ్యోతి)**

హనుమాన్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తి శ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది. గ్రామంలోని శంభు లింగేశ్వర స్వామి దేవాలయం, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు.ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు మహిళలు, యువకులు భక్తి పారవశ్యంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డప్పు వాయిద్యాలు, భజనలు, కోలాటాలు, కాషాయ జెండాలతో గ్రామ వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి."జై శ్రీరామ్.. జై హనుమాన్" నినాదాలతో పూసాల గ్రామం మార్మోగిపోయింది. శోభాయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగగా మహిళలు టెంకాయలు కొట్టి, హారతులతో స్వాగతం పలికారు. యువకులు క్రమశిక్షణతో పాల్గొని శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించారు.భక్తులకు నిర్వాహకులు చల్లని నీరు, పానీయాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ హనుమాన్ జయంతి వేడుకలు యువతలో భక్తి, దేశభక్తి, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఏడాదికంటే ఈసారి మరింత వైభవంగా శోభాయాత్ర నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.



# ధాన్యం అన్‌లోడింగ్ వేగవంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సుల్తానాబాద్, మే 9: (ప్రజా జ్యోతి)**



జిల్లాలో ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను తక్షణమే పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. శనివారం కలెక్టర్ జిల్లాలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్ తదితర అంశాలను పరిశీలించారు. సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్‌తో పాటు పెద్దకల్వల, సుల్తానాబాద్ మండల పరిధిలోని పలు రైస్ మిల్లులను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి నాణ్యమైన ధాన్యమే రైస్ మిల్లులకు తరలిస్తున్నందున ఎలాంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేసి రైతుల ఖాతాల్లో త్వరితగతిన నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచడంతో పాటు రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జంగంరెడ్డిపల్లె గ్రామంలో పెద కుటుంబ ఆడబిడ్డ వివాహనికి పది వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

**ఇల్లంతకుంట మే 9(ప్రజజ్యోతి)**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంత కుంట మండలంలోనీ జంగంరెడ్డీ పల్లె గ్రామంలో పేద కుటుంబ నాంపల్లి.తిరుపతి రమ గార్ల కుమార్తె భార్గవి ( ఆరాధ్య) రాకేశ్ గార్ల వివాహనికి టేక్ మంచాలు పది వేల రూపాయల వస్తువులను బి టి అర్ ఫౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లప్పుడు కళ్యాణ కానుకలు, సహాయాలు అందిస్తూనేవుంటామన్నారు. గ్రామాలలోని సేవా ప్రతినిధులు , యువకులు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ పుణ్య సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు నాయకులు సర్పంచ్ పండుగ.సునీత తిరుపతి , నాంపల్లి .బాలయ్య , పండుగ.మహేష్ , మల్లయ్య విజయ్ , శ్రీనివాసు తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం.

- **చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్‌రావు**

**సుల్తానాబాద్, మే 9 : (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల సింగిల్ విండో పరిధిలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతోందని సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్‌రావు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 200 మంది రైతుల నుంచి 20,548 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. శనివారం చిన్నకల్వలోని సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికాకుండా ధైర్యంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నకల్వల సింగిల్ విండో స్పెషల్ ఆఫీసర్ ముఫాసిర్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆయన సేవలను కొనియాడుతూ కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించారని ప్రశంసించారు. కార్యక్రమంలో సీఈవో రమేష్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.



## పెర్టిలైజర్ షాప్ ప్రారంభించిన మార్కెట్కమిటీ చైర్మన్.

**వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం హనుమాజీ పేట గ్రామంలో సుప్రీత్ రామ్ ఫర్టిలైజర్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ వేములవాడ రూరల్ మండలం సోషల్ మీడియా కన్వీనర్ చిలుక ప్రభాకర్ హనుమాజీ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు



## యువత మహిళలు విద్యా వంతులు రాజకీయాల్లోకి రావాలి.

**వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.**



దేశ భవిష్యత్తును నిర్మించేది యు వత సమాజానికి సమానత్వ దిశ చూపేది మహిళాశక్తి ప్రజాస్వా మ్యానికి బలమైన పునాది వేసే ది విద్యావంతుల నాయకత్వం. అందుకే నేటి భారత రాజకీయా ల్లో యువత, మహిళలు, చదు వుకున్న సామాజిక బాధ్యత గల వ్యక్తులు పెద్దఎత్తున ముందుకు రావాల్సిన అత్యవసర సమయం వచ్చింది. రాజకీయాలు కొందరి కుటుంబాలకు, కొందరి వర్గాలకు మాత్రమే పరిమితం కాకూడదు ప్రజల స మస్యలు తెలిసిన యువనాయకత్వం, సమాజ బాధ్యత తెలిసిన మహిళా నాయకత్వం, రాజ్యాంగ విలువలు తెలిసిన విద్యావంతు ల నాయకత్వం పెరిగితేనే దేశం లో నిజమైన సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది. యువత రాజకీయాల్లోకి రావాలి నిరుద్యోగం,విద్య,ఉపాధి,సాంకేతిక అభివృద్ధి కోసంమహిళలు నాయకత్వం వహించాలి భద్రత, సమాన హక్కులు,కుటుంబ సామాజిక పురోగతి కోసం విద్యా వంతులు పాలనలోకి రావాలి అవినీతి తగ్గి పారదర్శకత పెరగ డానికిఓటు వేయడం మాత్రమే కాదు నాయ కత్వం వహించడం కూడా ప్రజా స్వామ్యం లో భాగ మేసమాజం లో వెనుక బడిన వర్గాలు, బీసీ లు, ఎస్సీలు, ఎస్టీ లు, మైనార్టీలు, మహిళలు అంద రికీ సముచిత ప్రాతినిధ్యం దక్కా లంటే రాజకీయాల్లోకి కొత్త తరం రావాలిరాజకీయాల్లోమార్పువస్తేనేపాలనలో పారదర్శకతవస్తుంది సామాజికన్యాయంబలపడుతుందిరాజ్యాంగలక్ష్యాలునిజమవుతాయి

## సీఐ. రంజిత్ రావు ను. సన్మానించిన. సర్పంచ్ బంగారు రమేష్

**కాల్వ శ్రీరాంపూర్ మే 9 (ప్రజా జ్యోతి)**




కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల.వడ్డెర కాలనీలో శనివారం రోజున ఏర్పాటు చేసిన .కార్డెన్ చర్చ్ కార్యక్రమానికి .నూతనంగా సుల్తానాబాద్ సిఐగా. వచ్చిన రంజిత్ రావు ను. సర్పంచ్ బంగారు రమేష్. శాల్వాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకే బైపాస్ రోడ్డు

- **12.1 కిలోమీటర్ల దూరంతో 82 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయరమణరావు**

**పెద్దపల్లి ప్రతినిధి మే 09 ప్రజా జ్యోతి;**



రాజకీయాలకతీతంగా పెద్దపల్లిని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నామని ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం పెద్ద కల్వల వద్ద 82 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే బైపాస్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని పార్టీలకు అతీతంగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి 82 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు చేయడం శుభ సూచకం అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి మంత్రుల సహకారంతో చేయడం జరుగుతుందన్నారు. పెద్దపల్లిలో ఎన్నడు లేని విధంగా బస్సు డిపో, జిల్లా కోర్టు భవనం, డబల్ లైన్ రోడ్ల నిర్మాణాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, సెంట్రల్ లైటింగ్లు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గాన్ని సులభతరం చేసే దిశగా డబల్ రోడ్డులు, దేవాలయాల అభివృద్ధి మరియు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నానన్నారు. నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మరియు పెద్దపల్లి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అలాగే అమృత్ పథకం ద్వారా మంచి నీటి ట్యాంకులను నిర్మిస్తూ ప్రజల అవసరాలను తీస్తున్నామని గుర్తు చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు 12 కిలో మీటర్ల మేరకు డబల్ లైన్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు పనులు ప్రారంభించుకోవడం ఆనందదాయకమన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రజలందరూ సహకరిస్తూ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు సరైనదికాదు

- **సర్పంచ్ ఎలుక అంజనేయులు**

**తిమ్మాపూర్ మే 9 (ప్రజాజ్యోతి)**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులను తిమ్మాపూర్ పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాము.అర్ధరాత్రి నుంచే బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ బీజేపీ కలిసి కుమ్మక్కై బీఆర్ఎస్‌ను అణచివేయడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష స్వరాలను అణిచివేయాలనే ఉద్దేశంతోనే ఈ అక్రమ అరెస్టులు చేపట్టారు. శాంతియుతంగా ఉద్యమాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రభుత్వం వెంటనే ఇటువంటి నిర్బంధ రాజకీయాలకు ముగింపు పలికి అక్రమంగా అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు అలుగునుర్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పొన్నం అనిల్ కుమార్ గౌడ్,బొంగాని రమేష్ గౌడ్,కనపర్తి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన బేగంపేట గ్రామస్తులు

**రామగిరి, మే 09 (ప్రజాజ్యోతి) :**

ముత్తారం మండలంలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలకు వెళ్తున్న సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును బేగంపేట గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధికి మంత్రి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ తీసుకుంటూ అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి శివ, కుంట బక్కయ్య, బొంతల రమేష్, రుద్రవేణ మల్లేష్, కట్టగోని పోచాలు, అంకితి కుమార్ లతో పాటు స్థానికులు అబ్రార్, గోగుల శంకర్, ఏట రామేష్, జెట్టవేన రంజిత్, పోతారవేన శంకర్, బందారపు కుమార్, ఇల్లందుల బాపు, కేసనగొట్టు సాయిరాం, కేదారి, కట్టగోని రాజు, కొట్టే భూమయ్య, చీర్ల మల్లయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కార్డెన్ సెర్చ్

**కాల్వ శ్రీరాంపూర్ మే 9 (ప్రజా జ్యోతి)**

కాలువ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. వడ్డెర కాలనీలో .శనివారం ఉదయం కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని. ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీలో గల ప్రతి ఇల్లు సోదా చేశారు.20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేని వాహనాలను స్వాధీనపరుచుకున్నారు .ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు. పోతకపల్లి ఎస్సై. డి .రమేష్ ఏ ఎస్ ఐ నీలిమ .పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రైస్ మిల్లుల్లో హమాలీల సంఖ్యను వెంటనే పెంచాలని ఆదేశం
- ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి
- వర్షా ల నేపథ్యంలో ధాన్యం రక్షణకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- జిల్లాలోని రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, మే 09 ప్రజా జ్యోతి;**



జిల్లాలో ధాన్యం అన్ లోడింగ్‌ను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత కలెక్టరేట్ సమీపంలోని అన్నపూర్ణ రైస్ మిల్, పెద్ద కాల్వల వద్ద ఉన్న రాధాకృష్ణ రైస్ మిల్, సుల్తానాబాద్ మండలంలోని కదంబా పూర్ గ్రామ సాయి తేజ రైస్ మిల్, పూసాల గ్రామంలోని కళ్యాణి రైస్ మిల్, కాట్నపల్లి గ్రామంలోని గౌరీనాథ్ రైస్ మిల్, మమతా రైస్ మిల్, సదా లక్ష్మి రైస్ మిల్, లక్ష్మీ గణపతి రైస్ మిల్, అలాగే పూసాల గ్రామంలోని పరమేశ్వర రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్, నిల్వలు, ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ల జనరేషన్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రైస్ మిల్లుల వద్ద హమాలీల సంఖ్యను వెంటనే పెంచి అన్‌లోడింగ్ ప్రక్రియను రెట్టింపు వేగంతో పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తున్న నేపథ్యం లో మిల్లుల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు విధించరాదని స్పష్టం చేశారు. ట్రక్ షీట్లు వెంటనే జనరేట్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీలు 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఏడు రోజులలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ధాన్యం తడవకుండా అన్ని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. గన్నీ బ్యాగులు, టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా నిల్వ ఉంచాలని, అవసరమైన రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ తనిఖీల లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**గంభీరావుపేట మే 9 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున బిజెపి నాయకులతో కలిసి బిజెపి మండలాధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి. ఇంటింటికి వెళ్లి మోడీ చేసిన పనులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మోడీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఈ సమయంలో తెలంగాణలో అభివృద్ధి ధ్యేయంగా దాదాపు 7800 కోట్ల రూపాయల , అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి మరియు తెలంగాణలో అధికారాన్ని చేపట్టడానికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని ముందుకు రావాలి. భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలి. ప్రతి గ్రామం నుండి, ప్రతి వాడ నుండి ప్రజలను సమీకరణ చేయాలని,,సభ ప్రాంగణం జనసంద్రం గా మారేలా చేయండి. దేశ అభివృద్ధి కోసం – మోడీతో ముందుకు!" బలమైన భారత్ కోసం – మన ఓటు, మన మద్దతు! ఇది సాధారణ సభ కాదు ఇది దేశ భవిష్యత్తు నిర్ణయించే మహాసభ అందరూ కలిసి రండి... సభను చరిత్రలో నిలిచిన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ నాయకులు బిద్ది నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీనివాస్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ చారి రాజు బాలయ్య శంకర్ దేవేందర్ యాదవ్ రవీందర్ నాయక్ మల్లేష్ గౌడ్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నకల్వలలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలకు వైభవంగా ఏర్పాట్లు

**నేటి నుండి మూడు రోజులు ఉత్సవాలు**

**సుల్తానాబాద్, మే 09 (ప్రజా జ్యోతి):**



హనుమాన్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆంజనేయ స్వామి శోభాయాత్రలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పవిత్ర హనుమాన్ మాలలు ధరించిన భక్తులు ఆంజనేయ స్వామి విగ్రహాలతో గ్రామ పురవీధుల్లో భారీగా శోభాయాత్రలు చేపట్టగా, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామాలు మార్మోగాయి. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు.

మండలంలోని చిన్నకల్వల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి సంకటవిమోచన రామ భక్త వీర హనుమాన్ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం, సోమవారం సామ్రాజ్య పట్టాభిషేకం, మంగళవారం పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకలకు మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

భగవత్ దాసులు వంగపల్లి అనసూయాదేవి సుగుణాకర్ రావు, ఇనుగంటి దమయంతి లక్ష్మీ మనోహర్ రావు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నదానం, తాగునీరు, ప్రసాద వితరణ, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఉత్సవాల సందర్భంగా నిత్య అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు, హోమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యజ్ఞాకులు కొండపాక సత్యనారాయణాచార్యులు వివరించారు. మండలంలోని పలు దేవాలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణం, అఖండ భజనలు, హోమాలు జయంతి వరకు నిరంతరంగా కొనసాగుతున్నాయి. హనుమాన్ మాలలు ధరించిన భక్తులు 41, 21, 11 రోజుల దీక్షలు పూర్తి చేసుకుని హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని మాలవిరమణ చేపట్టనున్నారు. వివిధ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అగ్నిగుండాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.


చిన్నకల్వల దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా హోమ కార్యక్రమాలను దేవాలయ వ్యవస్థాపకులు సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో పండితులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రంలోని పెరుగిద్దె ఆంజనేయస్వామి దేవాలయం, పూసాల శంభుని శివాలయంలోనూ నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది.

కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయ మాలధారులకు మండల కేంద్రంలో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో చల్లని తాగునీరు, అల్పాహారం, పండ్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమాన్ని తుమ్మ రాజ్‌కుమార్ నిర్వహిస్తున్నారు.

## మున్సిపల్ కార్మికుడు లింగయ్యకు నివాళి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

**వేములవాడ,మే,9:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ కార్మికుడు చింతలఠాడేం లింగయ్య ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలిసిందే. అయితే ఈరోజు శనివారం నిర్వహించిన ఆయన దినకర్మ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా లింగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లింగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి మున్సిపల్ యంత్రాంగం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మున్సిపల్ కార్మికుడిగా లింగయ్య అందించిన సేవలు మరువలేనివని, ఆయన మరణం మున్సిపాలిటీకి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, పట్టణ నాయకులు సిరిగిరి శ్రీకాంత్, మైలారం రాము తదితరులు పాల్గొని లింగయ్యకు నివాళులర్పించారు.




## నవోదయలో ప్రవేశం సాధించిన ట్రినిటీ విద్యార్థిని రితన్యకు అభినందనలు

**చొప్పదండి మే 9 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపికైన కాసులపల్లి ట్రినిటీ స్కూల్ విద్యార్థిని నిట్టు రితన్యను ట్రినిటీ విద్యా సంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో స్థాపించబడిన ట్రినిటీ విద్యాసంస్థల ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం నవోదయ విద్యాలయ ప్రవేశాల్లో ట్రినిటీ విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని రితన్య కృషి, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు రితన్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- **ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
- **ప్రతిపక్షాల మాటలు నమ్మి అన్నదాతలు ఆందోళనకు గురికావద్దు.**
- **తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.**

**గంగాధర మే 09: (ప్రజా జ్యోతి):**



చొప్పదండి నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చిన రైతులు ఆందోళనకు గురికా వద్దని, రైతుల తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం భరోసా ఇచ్చారు. గంగాధర మండలం మధురానగర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్ల తీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జిపిఎస్ సిస్టంతో ధాన్యం కొనుగోలు వారం రోజులు ఆలస్యం అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ తూకం వేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, నిబంధన మేరకే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి లారీలను పంపించాలని కలెక్టర్ను కోరారు. కొనుగోలు చేసిన ధాన్యం తీసుకోకుండా మిల్లర్లు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మధుర నగర్ సర్పంచ్ వేముల భాస్కర్,పడాల రాజన్న, తూం రాజు కుమార్, వేముల అంజి, సాగి అజయ్ రావు,మంత్రి మహేందర్, దాతు అంజి తదితరులు పాల్గొన్నారు.



## దుమల స్థిర ప్రతిష్ట మహోత్సవానికి ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు......

**ఎల్లారెడ్డిపేట మే 9 (ప్రజా జ్యోతి )**


ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల గ్రామంలో శ్రీశ్రీ దేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి స్థిర ప్రతిష్ట మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు

## ఎన్డీఏ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన సైనిక్ విద్యార్థులు

**చొప్పదండి ,మే 9 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ విద్యార్థులు కె. నరేష్, ఆర్. సాయికుమార్, డి. అభినవ్ రెడ్డి లు గత నెల ఏప్రిల్ లో జరిగిన ఎన్డీఏ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ రాజా దత్త తెలిపారు. త్వరలో జరిగే ఎస్ ఎస్ బి ఇంటర్వ్యూ బోర్డు కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఇంటర్మీడియేట్ లో కె. నరేష్ 202426 బ్యాచ్ కాగా, ఆర్. సాయి కుమార్ ,డి. అభినవ్ రెడ్డి లు 202325 బ్యాచ్ కు చెందిన కాడేట్ లు. వీరు మాట్లాడుతూ తాము కష్టపడి చదివిన దానికి తోడు గురువుల ప్రోత్సాహం తో ఈ స్థాయికి ఎదిగామని అన్నారు.డైరెక్టర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాడేట్ ల సక్సెస్ ను విద్యార్థులందరు స్ఫూర్తి గా తీసుకొని ముందు బ్యాచ్ ల వారు రానించాలని అన్నారు.





## హిమ్మత్ నగర్లో వైభవంగా బీరప్ప పట్నాలు.

**గంగాధర మే 09: (ప్రజా జ్యోతి)**

మండలం హిమ్మత్ నగర్లో బీరప్ప పట్నాలు వైభవం నిర్వహించారు. బోనాలు తీసి బీరప్ప స్వామికి సమర్పించారు. సర్పంచ్ బీర్ల ఆనందం బోనం ఎత్తుకొని స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొని, ఉత్సవాన్ని నిర్వహించారు.



## సేంద్రియ ఎరువులతో భూసారం కాపాడాలి

**సుల్తానాబాద్, మే 9:**

రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వాలని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న సూచించారు. మండలంలోని చిన్నకల్వల గ్రామ రైతు వేదికలో శనివారం నిర్వహించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ రైతు వారోత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరి సాగులో వర్మికంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులను వినియోగించడం వల్ల భూసారం పరిరక్షించబడటంతో పాటు పంట దిగుబడులు మెరుగు పడతాయని తెలిపారు. అధిక రసాయన ఎరువుల వినియోగం భూమి సారవంతతను తగ్గిస్తోందన్నారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఈ. పైడితల్లి మాట్లాడుతూ వరి కోత అనంతరం కొయ్యకళ్ళను కాల్చివేయకుండా భూమిలో కలియదున్నాలని



రైతులకు సూచించారు. ఇలా చేయడం వల్ల నేలలో పోషకాలు పెరిగి తదుపరి పంటలకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం భూసార పరిరక్షణపై రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవర్నేని మోహన్‌రావు, సీఈవో రమేష్ సర్పంచ్ స్రవంతి, ఏఈవో ప్రశాంత్, హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం సందర్శన.

- **సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ...**

**కొనరావుపేట, మే.9(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ,సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ. ధాన్యం తరలించడానికి లారీల కొరత వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రహించి ట్రాక్టర్ లలో ధాన్యాన్ని తరలిరించాలని సూచించారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సహకరించి త్వరిగతిన ధాన్యన్నీ దిగుమతి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ధాన్యం త్వరగా తరలిపోవడంతో పాటు రైతులకు ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.అతని వెంట జిపివో హమాలీలు రైతులు ఉన్నారు.



## గుడాటి పల్లె గ్రామం నుండి కొండగట్టుకు భక్తుల పాదయాత్ర

**శంకరపట్నం: మే 9 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని గుడాటిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయస్వామి భక్తులు శనివారం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్ర చేపట్టారు. ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర ప్రారంభమైంది. సుమారు 40 మంది భక్తులు హనుమాన్ చాలీసా, భజనలు పాడుతూ కరీంనగర్, మీదుగా సుమారు కాలినడకన మధ్యలో గ్రామస్థులు భక్తులకు చల్లని మజ్జిగ, అన్నదానం ఏర్పాటు చేశారు. ఆదివారం రోజున సాయంత్రం కొండగట్టు ఆలయానికి చేరుకున్న భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మాల విరమణ చేస్తారు ప్రతి ఏడాది జయంతి రోజున ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నాం



## వడదెబ్బతో మహిళా మృతి...

- **గ్రామంలో విషాద ఛాయలు...**

**కొనరావుపేట, మే.9(ప్రజాజ్యోతి)**



తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఓ మహిళ మృతి చెందిన సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళితే గ్రామస్తులు వివరాలు తెలిపిన ప్రకారం కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన కొలకాని భూదవ్వ,(68) అనే మహిళ తీవ్ర ఎండలో పనులకు వెళ్లగా అస్వస్థతకు గురికాగా కుటుంబ సభ్యులు చికిత్స చేయించగ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి కొడుకు నాగరాజు, కుమార్తె ఉన్నారు. వేసవికాలంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని తగినంత నీరు తాగుతూ జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మత్తుకు దూరంగా... మైదానాలకు చేరాలి

- యూత్ కాంగ్రెస్ క్రికెట్ పోటీల ముగింపు వేడుకలో ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 9 ప్రజా జ్యోతి:



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలను అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత 25 రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు శనివారం ఫైనల్‌కు చేరుకున్న సందర్భంగా ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.
ఫైనల్ మ్యాచ్‌లో సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామ జట్టు విజేతగా నిలవగా, మొదటి బహుమతిగా రూ.50 వేల నగదు మరియు ట్రోఫీని ఎమ్మెల్యే అందజేశారు. రన్నరప్‌గా నిలిచిన పెద్దపల్లి పట్టణం 9వ వార్డు జట్టుకు రూ.25 వేల నగదు బహుమతి మరియు ట్రోఫీని ప్రదానం చేశారు. అలాగే పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ క్రీడాకారులకు ప్రత్యేక ట్రోఫీలు అందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ యువత మత్తుకు బానిస కాకుండా మైదానాలకు రావాలనే లక్ష్యంతో యూత్ కాంగ్రెస్ నాయకులు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, గెలిచిన వారు అతిగా సంబరపడకుండా, ఓడిన వారు నిరాశ చెందకుండా ముందుకు సాగాలని సూచించారు. గత 25 రోజులుగా పోటీల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడిగా క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో యువతకు మరిన్ని క్రీడా అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షుడు ముత్యాల నరేష్, మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి.

- చందుర్తి సిఐ రవీందర్

కొనరావుపేట, మే.9 ప్రజా జ్యోతి)

కొనరావుపేట మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో సోదర భావంతో జరుపుకోవాలని చందుర్తి సీఐ రవీందర్, సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవభావంతో వ్యవహరించి సామరస్యాన్ని కాపాడాలని సూచించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పరస్పర సహకారంతో వేడుకలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని తెలిపారు. యువత సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులకు దూరంగా ఉండాలని సూచించారు. పండుగ రోజున ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రగతి ప్రణాళికవిద్యాభ్యాసం పై అవగాహన కార్యక్రమలు

గంభీరావుపేట మే 9 (ప్రజా జ్యోతి):



గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - ఎడ్యుకేషన్ వీక్ సెలబ్రేషన్స్ కార్యక్రమాల భాగంగా 2026మే 11వ తేదీ నుండి మే 17వ తేదీ వరకు వారం రోజులపాటు వివిధ విద్యా, సాంస్కృతిక మరియు విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి. విజయలక్ష్మి తెలిపారు.విద్యార్థుల్లో నాణ్యమైన విద్య, వ్యక్తిత్వ వికాసం, సాంకేతిక అవగాహన మే 11న ప్రారంభోత్సవ కార్యక్రమం, బ్రోచర్ ఆవిష్కరణ, అవగాహన ఒప్పందాల కుదుర్చడం, మౌలిక సదుపాయాలు నిర్వహించబడతాయి. మే 12న పీజీ కోచింగ్ సెషన్లు, యోగా మరియు ధ్యాన కార్యక్రమాలు, మే 13న అకాడమిక్ అవుట్‌రీచ్ కార్యక్రమాలు, కమ్యూనిటీ ఇంటరాక్షన్ కార్యక్రమాలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమాలు జరుగుతాయి. మే 14న పేరెంట్ టీచర్ సమావేశం, క్యాంపస్ సందర్శన, పూర్వ విద్యార్థుల సమావేశం, మే 15న లైబ్రరీ డే వేడుకలు, పుస్తక ప్రదర్శన, పుస్తక దాన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించనున్నారు. మే 16న కృత్రిమ మేధస్సు (ఏఐ) అవగాహన సదస్సులు, నిర్వహించబడతాయి. మే 17న సన్మాన కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ముగింపు సభతో ఎడ్యుకేషన్ వీక్ వేడుకలు ముగుస్తాయి.ఈ కార్యక్రమాలు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలకు అనుగుణంగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్దిదారులు

ధర్మారం, మే 9 (ప్రజాజ్యోతి న్యూస్):



మండలంలోని చామనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటిని పూర్తి చేసుకున్న కల్వల దేవమ్మబాపు దంపతులు నూతన గృహప్రవేశం నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచనల మేరకు ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ ఇంటిని ప్రారంభించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, డీసీసీ కార్యదర్శి కొత్త నరసింహ, గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు నూతన దంపతులకు కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌడ గోవింద్, వార్డు సభ్యులు బేధగం హారిక అంజయ్య, దాసరి సాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ చందు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్న సుల్తానాబాద్ పోలీసులు

- కంటైనర్, ఐచర్ వ్యాన్ స్వాధీనం.. నలుగురిపై కేసులు నమోదు

సుల్తానాబాద్, మే 9 : (ప్రజా జ్యోతి)




అక్రమంగా ఎద్దులు, ఆవులను తరలిస్తున్న రెండు వాహనాలను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకుని నలుగురిపై కేసులు నమోదు చేశారు. శనివారం తెల్లవారుజామున సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డిలు పోలీసు సిబ్బందితో కలిసి దుబ్బపల్లి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక కంటైనర్‌లో 33 ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తేలింది. ఈ ఘటనలో ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలానికి చెందిన అబ్దుల్ ఖాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అలీపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్ నుంచి కర్ణాటకకు ఐచర్ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకుని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి కర్ణాటకకు చెందిన సయ్యద్ షాబాద్, సయ్యద్ మొయినుద్దీన్‌లపై కేసులు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న ఆవులు, ఎద్దులను సమీప గోశాలలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పశువులను అక్రమంగా లేదా పరిమితికి మించి తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రంజిత్‌రావు హెచ్చరించారు.

## నూతన దంపతులకు ఆశీస్సులు అందించిన ప్రణవ్ బాబు

వీణవంక, మే 9(ప్రజాజ్యోతి )

వీణవంక మండలంలో నిర్వహించిన పలు వివాహ కార్యక్రమాలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన అబ్బరవేని ఓదెల కుమారుడి వివాహం జమ్మికుంటలోని తాజ్ గార్డెన్ అబాదిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ బాబు నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కనపర్తి గ్రామానికి చెందిన చిట్టిరెడ్డి చంటి రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే బేతిగల్ గ్రామంలో భోగం వెంకటస్వామి కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, కోమిడి రాకేష్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు వావిలాల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, సర్పంచ్ అందె శ్రీమతికుమార్, ఉపసర్పంచ్‌లు నామిని విజేందర్, మద్ది మహేష్, డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, మసాడి చొక్కారావు, మేకల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణీ ..

**రాయికల్, మే 09 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం, వడ్డెర కాలనీ గ్రామం అంగన్వాడీ కేంద్రములో శనివారం రోజున గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యము పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్సు, మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగింది.. ఈ కార్యక్రమంలో తల్లులకు ఎండలు బాగా ఉన్నందున పిల్లలు తల్లులు తీసుకొనవలసిన జాగ్రత్తలు ఎక్కువసార్లు పానీయాలు వాటరు కొబ్బరి నీళ్లు తాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, వార్డు సభ్యులు మాధురి, ఆయమ్మ లక్ష్మి, గర్భవతులు, బాలింతలు తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.




# ముందస్తు నిర్ధారణ పరీక్షలతోనే క్షయ నివారణ సాధ్యం...

- **జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**రాయికల్,మే 09 (ప్రజా జ్యోతి)**

ముందస్తు నిర్ధారణ పరీక్షలతో క్షయ వ్యాధి నివారణ సాధ్యమవుతుంది. అని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.. రాయికల్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలోనీ ఇటుక బట్టి, కోళ్ళ ఫాంలో పనిచేసే కార్మికులకు శనివారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకలి లేకపోవడం, దగ్గు, బరువు తగ్గడం, రాత్రి జ్వరం తదితర లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలనీ అన్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా పరీక్షలు, మందులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇల్లెందుల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కడకుంట్ల భూమయ్య, ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ , శుష్మ ఆశా కార్యకర్త పాల్గొన్నారు.



# అల్లర్లు సృష్టించే నాయకుడు కాదు... పరిష్కారం చూపే నాయకుడు కావాలి..!

- **వీణవంక మండల ప్రజలు – మేధావుల ఆవేదన**

**వీణవంక, మే 9 (ప్రజాజ్యోతి)**

రాజకీయం అంటే ఒకప్పుడు ప్రజాసేవ, విలువలు, నిబద్ధతకు ప్రతీకగా ఉండేదని... కానీ నేటి పరిస్థితుల్లో రాజకీయాల అసలు లక్ష్యం మారిపోతుందనే ఆందోళనను వీణవంక మండల ప్రజలు, మేధావులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం పోరాడాల్సిన నాయకులు ఇప్పుడు ప్రచార రాజకీయాలు, పరస్పర విమర్శలు, అల్లర్ల రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమని పేర్కొన్నారు.

**ఒకప్పటి రాజకీయం... ఇప్పటి పరిస్థితి**

ఒకప్పుడు నాయకులు గ్రామాల్లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసేవారని, ఇప్పుడు మాత్రం ఎన్నికల సమయంలో మాత్రమే ఇంటింటికీ వెళ్లి, ఆ తర్వాత ప్రజలను మరచిపోతున్నారని విమర్శించారు.

“అవ్వా, అయ్యా, బాపూ, చెల్లి” అంటూ ఓట్ల సమయంలో పలకరించే నాయకులు... గెలిచిన తర్వాత ప్రజలతోనే అవమానకరంగా మాట్లాడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అభిప్రాయపడ్డారు.

**“తాంతం... గుద్దుతాం...” రాజకీయాలు వద్దు**

“తాంతం... గుద్దుతాం...” వంటి పదజాలం నాయకత్వానికి తగదని, ప్రజలను కలిపే నాయకత్వం కావాలే గానీ రెచ్చగొట్టే రాజకీయాలు వద్దని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన నాయకులు వ్యక్తిగత విమర్శలు, ద్వేషపూరిత మాటలతో సమాజంలో విభేదాలు పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయం ప్రజల కోసమే కావాలి

రాజకీయం అనేది కుర్చీల కోసం కాదు, ప్రజల భవిష్యత్తు కోసం ఉండాలని, ప్రజల నమ్మకం గెలుచుకున్న నాయకుడే నిజమైన నాయకుడని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకత్వం కాదు... అవసర సమయంలో ప్రజలకు అండగా నిలిచే నాయకత్వమే ప్రజల గుండెల్లో నిలుస్తుందని పేర్కొన్నారు.

**బయట శత్రుత్వం... లోపల స్నేహం..!**

బయట శత్రుత్వం చూపిస్తూ, లోపల స్నేహంగా ఉండే రాజకీయ ధోరణిపై కూడా మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల ముందు విమర్శలు చేసుకుంటూ, తెరవెనుక చేతులు కలుపుకోవడం ప్రజల్లో రాజకీయాలపై నమ్మకం తగ్గిస్తోందని అన్నారు. విభేదాలు ప్రజల సమస్యల కోసం ఉంటేనే ప్రజాస్వామ్యానికి ఉపయోగకరమని, రాజకీయ నాటకాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయని అభిప్రాయపడ్డారు.

**రోజుకు ఒక్క గ్రామమైనా తిరగండి నాయకుల్లారా...**

“ప్రజల ఇళ్లకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకోండి. ఏసీ గదుల్లో కూర్చొని రాజకీయాలు చేయడం కాదు... రైతు బాధ, నిరుద్యోగి ఆవేదన, పేదల సమస్యలు తెలుసుకున్నప్పుడే నిజమైన నాయకత్వం తెలుస్తుంది,” అని మండల ప్రజలు, మేధావులు సూచించారు.

**ప్రజల గుండెల్లో నిలిచేది సేవే**

ప్రజలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించే నాయకత్వం కంటే... సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వమే సమాజానికి అవసరమని, ప్రజల గౌరవాన్ని కాపాడుకునే వారే నిజమైన ప్రజానాయకులని వారు పేర్కొన్నారు.

# ప్రజాపాలనప్రగతి ప్రణాళిక" లో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి:..సిఎస్ రామకృష్ణారావు

- **ఈనెల 11 నుంచి 17 వరకు విద్యాశాఖ వారోత్సవాలు**
- **ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ అంశాలపై సమీక్ష నిర్వహించిన సిఎస్ రామకృష్ణారావు**

**పెద్దపల్లి ప్రతినిధి, మే- 09 ప్రజా జ్యోతి;**

ప్రజాపాలనప్రగతి ప్రణాళిక" లో భాగంగా ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు విద్యాశాఖ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం, సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ,,, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు ఈ నెల 11 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు ఏడు రోజుల పాటు ప్రణాళికకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో పనుల శంకుస్థాపనలు, ఎస్ ఎస్ సి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ప్రత్యేక విద్య శిబిరాల నిర్వహణ, వర్క్ షాప్ ల ఏర్పాటు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకల కార్యక్రమాలు నిర్ణిత ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి, సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. వర్షాలకు ధాన్యం తడిసి పోకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలింపు చేపట్టాలని వివరించారు. తగినన్ని గన్ని సంచులు, లారీలు, తగినంతమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ,ఇంటర్మీడియట్ అధికారి కల్పన, జిసిడి ఓ కవిత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సరుకులు

**రాయికల్, మే 9 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవులు సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు 25 రోజులకు ఇంటికి సరుకులు బియ్యం పప్పు నూనె గుడ్లు పాలు బాలామృతం ప్లస్ మురుకులు ఇంటికి ఇవ్వడం జరిగింది. 0 నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు తీయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూఎండలు బాగా ఉన్నందున తల్లులు పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎక్కువసార్లు నీరు కొబ్బరి నీరు తాగించవలెనని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్ధం సుధీర్ రెడ్డి, సెక్రెటరీ మహేష్,వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు జుంబర్తి జమున,బొడ్డుపెల్లి రమాదేవి,మండల నిషిత, ఏఎన్ఎం జలజ,ఆశా కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత, పడిగెల లావణ్య, వివో ఏలు కవిత, రజియా,గర్భవతులు తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## నాచుపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కొడిమ్యాల, మే 09 (ప్రజాజ్యోతి):**

మండలం నాచుపల్లి గ్రామంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 220 మందికి డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి, భరత్, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, గూడూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిఘా నీడలో పోరుమల్ల... 16 సీసీ కెమెరాల ప్రారంభం

**మేడిపల్లి మే 9 ప్రజా జ్యోతి**

మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మెట్పల్లి డీఎస్పీ రాములు 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సి ఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, పోరుమల్లను ఆదర్శంగా తీసుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన దమ్మన్నపేటకు చెందిన షేర్ నగేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ అంజన్న, ఉపసర్పంచ్ ప్రణయ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగు రమేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండి కొండగట్టు "పెద్దహనుమాన్ జయంతి" ఉత్సవాలు..

- మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలు.
- మూడు లక్షల భక్తులు వస్తారని అంచనా
- 4లక్షల లడ్డు ప్రసాదాల తయారీ
- భక్తులకు మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తి
- ఆలయ ఈవో అంజన రెడ్డి.

**మల్యాల, మే 9, ప్రజా జ్యోతి:**





జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నేటి నుండి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జయంతి ఉత్సవాల సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్సవాల ఏర్పాట్లు ఇప్పటికే పరిశీలించారు. భక్తులకు హనుమాన్ దీక్ష పరులకు కొండగట్టు పై అన్ని మౌలిక వసతులను ఆలయ ఈవో అంజన రెడ్డి ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రస్తుతం 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్న క్రమంలో భక్తులు దీక్షపరులకు ఉపశమనం కలిగేందుకు ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. తాగేందుకు కొండగట్టుపై రహదారి వెంట ఆటోలలో మంచినీటి ట్యాంకర్లతో మినరల్ వాటర్ ఏర్పాటు చేశారు. దీక్షాపరులు భక్తులు కోనేరులో స్నానాలు చేసేందుకు మంచినీటితో నింపారు. దీక్ష విరమణ కోసం హనుమాన్ దీక్షపరులకు ప్రత్యేక గదులను కేటాయించారు. దీక్ష విరమణకు దైవ దర్శనం కోసం టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. అంజన్నను దర్శించుకునేందుకు దీక్షపరులు క్యూ పద్ధతి పాటించేందుకు చలువ పందిర్లను ఏర్పాటు చేశారు. దీక్షపరులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు నాచుపల్లి జేఎన్టీయూ కళాశాల సమీపంలో వాహనాల పార్కింగ్‌ఏర్పాటు చేశారు. కొండగట్టు కింది నుండి పై జంక్షన్ వద్దకు నడక దారిలో వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుండి మూడు రోజులపాటు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో దీక్ష పరులు భక్తులు సుమారు మూడు లక్షల వరకు వస్తారని ఆలయ అధికారులు అంచనా వేశారు. భక్తులకు దీక్షపరులకు సుమారు నాలుగు లక్షల వరకు లడ్డు ప్రసాదాలను తయారు చేశామని ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు.........

## బుగ్గారం మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**బుగ్గారం, మే 9 (ప్రజాజ్యోతి ):**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైన ఈ పనులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మండల కేంద్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలోని అన్ని కాలనీల్లో దశలవారీగా సీసీ రోడ్లు నిర్మించి ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారి సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

- చికెన్ సెంటర్, శివాలయ చోరీల్లో ప్రమేయం ఉన్నట్లు గుర్తింపు

**బుగ్గారం, మే 09 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పలు దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. మండలంలోని చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఎనగంటి గంగయ్య తన చికెన్ సెంటర్‌లో దొంగతనం జరిగి రూ.12,500 నగదు అపహరించబడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో చిన్నాపూర్ గ్రామానికి చెందిన గట్టు రాజేందర్ ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించినట్లు ఎస్సై వెల్లడించారు. అలాగే ఇదే వారంలో బుగ్గారం ఎక్స్‌రోడ్ వద్ద ఉన్న ద్వికోటి శివాలయంలో జరిగిన చోరీ ఘటనలో కూడా అదే నిందితుడి ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తం కావడంతో విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో శివాలయంలో రూ.5,800 నగదు దొంగతనం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పేర్కొన్నారు. నిందితుడి వద్ద నుంచి రూ.5,800 నగదును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్లు, దుకాణాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణతో పాటు నిందితుల గుర్తింపులో పోలీసులకు సహకారం అందుతుందని తెలిపారు.



# మక్కల కొనుగోళ్లలో జాప్యంపై రైతుల ఆవేదన

- **మార్కెట్ యార్డ్‌లో రైతులతో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ భేటీ**

**రాయికల్, మే 09 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మార్కెట్ యార్డ్‌ను మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. మార్కెట్‌కు మక్కలు తీసుకొచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ అధికార బలంతో కొందరు నాయకుల ధాన్యాన్ని ఇళ్ల వద్దే తూకం వేస్తుండగా, మార్కెట్‌లో ధాన్యం పోసిన సామాన్య రైతులను పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ సమస్యపై జగిత్యాల జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే మక్కల కొనుగోళ్లు చేపట్టాలని, లేకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపి మాధవి, రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి, బర్కాం మల్లేష్, మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# చివరి మజిలీకి చేరిన వరి ధాన్యం

- **స్మశాన వాటికలోనే వరి ధాన్యం స్టోరేజ్**

**మల్యాల, మే 9,ప్రజా జ్యోతి :**

సర్వాపూర్ గ్రామంలో వరి ధాన్యాన్ని రైతులు చివరి మజిలీకి (స్మశాన వాటిక)చేర్చారు. స్మశాన వాటిక లోనే వరి ధాన్యాన్ని స్టోరేజ్ (ఆరబోయడం) చేయడం రైతు పడే కష్టాన్ని కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తుంది. కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన అధికారులు సరైన స్థలాన్ని రైతులకు చూపించకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో వారికి స్మశాన వాటికే దిక్కుగా మారింది. అధికారిక యంత్రాంగం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వరి ధాన్యం నిలువకు సరైన స్థలాన్ని కేటాయించకపోవడంతో రైతు పరిస్థితి చివరి మజిలీకి చేరిందా? అన్న దుస్థితి ఆ గ్రామంలో నెలకొంది. ఇంత జరుగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, అధికారులు పట్టనట్టు ఉండడం ఈ ఘటన స్థానికంగా తీవ్ర విమర్శలకు తావు ఇస్తుంది.



# కొండగట్టు పెద్ద జయంతి ఉత్సవాలకు అంకురార్పణ

**మల్యాల,మే 9, ప్రజా జ్యోతి :**

కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించనున్న హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం సాయంత్రం యాగశాల శుద్ధి, పుణ్యాహవచనం, అంకురార్పణ, అఖండ దీపస్థాపన కార్యక్రమాలను ఆలయ అధికారులు అర్చకులతో కలసి వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలకు శుభారంభం చేశారు. స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకిపై ఆలయ పరిసర ప్రాంతాలలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి, స్థానాచారి కపిందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, సునీల్, టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజన రెడ్డి తెలిపారు.



# ఆలియా నాయక్ తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**రాయికల్, మే 09 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం ఆలియా నాయక్ తండా గ్రామానికి చెందిన లావుడ్యా కైక తార్య నాయక్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు చీర కానుక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు సొంతింటి కలను సాకారం చేస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సంతోష్, ఉప సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సుష్మ, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, కోల శ్రీనివాస్, ఎంఏ ముఖీద్, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆర్ ఎఫ్ సి,కాంట్రాక్టు కార్మికులకు పని భద్రత కల్పించాలి.

**రామగుండం , మే 09 (ప్రజా జ్యోతి)**



అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటేడ్ ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రధాన గేటు ముందు గత రెండు రోజులుగా కాంట్రాక్ట్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్నా కార్మికులకు ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలిసి మద్దతు ప్రకటించి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు సిపిఐ కమాన్ పూర్ మండల కార్యదర్శి కందుకూరి రాజారత్నం లు మాట్లాడుతూ కార్మికులకు పని భద్రత కల్పించాలి వలస కార్మికులను తొలగించి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. స్థానికంగా ఫ్యాక్టరీ ప్రారంభానికి అనేక ఆందోళనలు చేసి ప్రారంభించుకుంటే నాన్ లోకల్ అధికారులు కాంట్రాక్టర్లు వలస కార్మికులతో ఫ్యాక్టరీని నడిపిస్తామంటే ఖబర్దార్ యజమానుల్లారా చూస్తూ ఊరుకోమని వారు హెచ్చరించారు.వెంటనే వలస కార్మికుల ను తొలగించాలి, స్థానిక యువతకి ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.తొలగించిన 7 మంది కార్మికుల ను వెంటనే ఉద్యోగ అవకాశం కలిపించాలి. కార్మికులకు ఆసుపత్రి సదుపాయం, "ఇఎస్ఐఇపిఎఫ్", బోనస్,హైట్ అలావెన్స్,డస్ట్ అలావెన్స్ సెప్టి పరికరాలు,మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి,పిల్లలు చదువుకోవడానికి ఉచిత విద్య సదుపాయం కలిపించాలి,పని ప్రదేశానికి కార్మికులను తీసుకొని పోవడానికి కన్వినేన్స్ వేకిల్ ఏర్పాటు చేయాలి. పని ప్రదేశం కార్మికులకు రక్షణ సదుపాయాలు, మంచినీటి సదుపాయం కలిపించాలని వారు డిమాండ్ చేసారు. ఆర్ ఎఫ్ సి ల్ లో కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నా ఆందోళనకు ఏఐటీయూసీ ఎప్పుడు మద్దూతూ ఉంటుందని కార్మికులకు ఎర్ర జెండా అండగా ఉంటుందని సమస్యలు పరిష్కరించాలంటే ఆడుకుంటే రావు పోరాడి సాదించుకోవాలని అబ్దుల్ కరీం, శనిగరపు చంద్ర శేఖర్, కందుకూరి రాజా రత్నం, లు కార్మికులకు పిలుపు నీంచారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నగర సమితి నాయకులు కలికోట సతీష్ కుమార్, మామిడిపల్లి శ్రీనివాస్ షేక్ మసూద్, గౌరీ శ్రీ, బొగే వందన, పిట్టల అమూల్య, సకటం రమ్యశ్రీ లు కార్మికులకు పిలుపునిచ్చారు.